ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం, జనవరి 11, 2026 పేజీలు: 7



# మున్సిపల్ ఎన్నికలకు సన్నాహాలు

- గుర్తులు ఖరారు చేసిన ఎన్నికల సంఘం
రిజిష్టర్డ్ పార్టీలు, స్వతంత్రులకు 75 గుర్తులు
- గుర్తింపు పొందిన పార్టీలకు పార్టీ గుర్తులు




(కామారెడ్డి, ప్రజాజ్యోతి)

త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు జిల్లా అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తున్నది. తుది ఓటర్ల జాబితాలో మునిగి తేలుతున్న అధికారులు పోలింగ్ స్టేషన్ల మ్యాపింగ్ చేస్తున్నారు. వార్డులు, డివిజన్ల వారీగా 2025 అక్టోబర్ 1వ తేదీ నాటి అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల జాబితాలను అనుసరించి రూపొందించిన ముసా యిదా ఓటర్ల జాబితాలను ఈ నెల ఒకటవ తేదీన విడుదల చేసిన విషయం తెలిసిందే. 5వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించి, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కూడా సమావేశాలు నిర్వహించారు. ఈ నెల 10వ తేదీన ఓటర్ల తుది జాబితాలను విడుదల

-మిగతా 2లో..



## కాలభైరవ నూతన అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం



3 లో

# కొండాపూర్ యువత జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

వాలీబాల్ లీగ్-2 టోర్నమెంట్‌లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: జనవరి, 10 (ప్రజా జ్యోతి) సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన వాలీబాల్ లీగ్--2 టోర్నమెంట్‌ను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సర్వీస్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో రాజకీయ పోరాటాలకు కేంద్రంగా నిలిచిన కొండాపూర్ గ్రామం నేడు క్రీడల ద్వారా జాతీయ,

-మిగతా 2లో..



# మున్సిపల్ ఎన్నికలకు సన్నాహాలు

చేయాల్సి ఉండగా, సవరణకు మరో రెండు రోజులు గడువు విధించారు. ఆ మేరకు జాబితాలను సవరించి ఈ నెల 12వ తేదీన ఓటర్ల తుది జాబితాను విడుదల చేయనున్నారు. 13వ తేదీన పోలింగ్ కేంద్రాల ముసాయిదా, 16న ఫొటోలతో కూడిన ఓటర్ల జాబితాను వెలువరిం చనున్నారు. ఈ తంతు పూర్తయిన తర్వాత రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టనున్నారు. ఆ తర్వాత ఎన్నికల షెడ్యూల్ సంక్రాంతి పండుగ తర్వాత విడుదలయ్యే సూచనలు కనబడుతున్నాయి. షెడ్యూల్ విడుదలకు ముందే అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

గతంలో నిర్వహించిన ఎన్నికల సందర్భంగా ఎక్కడైతే పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారో, అక్కడే ఈ ఎన్నికల్లో కూడా ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఆ స్టేషన్ల స్థితిగతులు, వసతుల గురించి ఆరా తీస్తున్నారు. ప్రత్యామ్నాయంగా కూడా మరికొన్ని చోట్ల పరిశీలిస్తున్నారు. నామినేషన్ల కేంద్రాల పరిశీలన కూడా చేస్తున్నారు. ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఉన్న నేపథ్యంలో అనుబంధంగా ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాల్లో జాతరలు జరగనున్నాయి. ఈ జాతరలకు వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాల్సి ఉన్నందున జాతర అయిన తర్వాతనే ఫిబ్రవరి మొదటి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే సూచనలు కనబడుతున్నాయి.

**గుర్తులు ఖరారు చేసిన ఎన్నికల సంఘం..**

మున్సిపల్ ఎన్నికలు పార్టీల గుర్తులపైనే జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా పార్టీల గుర్తులతోపాటు రిజిష్టర్డ్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల కోసం 75 గుర్తులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఖరారు చేసింది. జాతీయ గుర్తింపు పొందిన పార్టీల్లో అమ్ ఆద్మీ పార్టీ గుర్తు చీపురు, బహుజన సమాజ్ వాది పార్టీ ఏనుగు, భారతీయ జనతా పార్టీ కమలం, సీపీఐ గుర్తు సుత్తె కొడవలి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం, రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీల్లో ఏఐఎంఐఎం పార్టీ గాలిపటం, భారత రాష్ట్ర సమితి గుర్తు కారు, తెలుగుదేశం పార్టీ సైకిల్, వైఎస్ఆర్‌సీపీ గుర్తు సీలింగ్ ఫ్యాన్ పంఖా, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తు సింహం, సీపీఎం గుర్తు కంకి కొడవలి, జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసు, ఇండియన్ యూని యన్ ముస్లిం లీగ్ పార్టీ గుర్తు నిచ్చెన. ఇవేగాకుండా 77 రిజిష్టర్డు పార్టీలు ఉన్నాయి. కానీ శాశ్వత పార్టీ గుర్తులను కేంద్ర ఎన్నికల కమిషన్ కేటాయించ లేదు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఆయా ఎన్నికల్లో సాధించాల్సిన ఓట్లను పొందలేక పోవడంతో ఆ పార్టీలకు శాశ్వత గుర్తులు కేటాయించలేదు. ఆయా పార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ల సమయంలో బీ ఫారాలు సమర్పిం చినా కూడా అక్షర మాలను అనుసరించి స్వతంత్రులకు కేటాయించే గుర్తులను కేటాయించారు. వాటిలో ఎయిర్ కండిషనర్, ఆపిల్, గాజులు, పండ్ల బుట్ట, బ్యాట్, బ్యాటరీ టార్చ్, బైనాక్యూలర్స్, సీసా, బ్రెడ్, బకెట్, కెమెరా, క్యారమ్ బోర్డు, చెయిన్, కుర్చీ, చపాతీ రోలర్, కోటు, కొబ్బరి తోట, మంచం, కప్పు సాసర్, కటింగ్ ప్లేయర్, డ్రిల్లింగ్ మిషన్, డంబెల్స్, విద్యుత్ స్తంభం, కవర్, పిల్లనగ్రోవి, ఫుట్ బాల్, ఫుట్ బాల్ ఆటగాడు, గౌను, గరాటా, గ్యాస్ సిలిండర్, గ్యాస్ పొయ్యి, గ్రామ్‌ఫోన్, ద్రాక్ష పండ్లు, పచ్చి మిరపకాయ, తోపుడు బండి, హెడ్ ఫోన్, హాకీ కర్ర బంతి, పనస పండు, బెండకాయ, పోస్టు డబ్బా, గొళ్లెం, లూడో, అగ్గి పెట్టె, మైక్, మూకుడు, ప్యాంటు, పెన్ డ్రైవ్, అనాస పండు, కుండ, ప్రెషర్ కుక్కర్, రిఫ్రిజిరేటర్, ఉంగరం, సేఫ్టీ పిన్, కుట్టు యంత్రం, కత్తెర, నౌక, సితార్, సాక్స్, సోఫా, స్పానర్, స్టెత స్కోప్, స్టూల్, స్విచ్ బోర్డు, టేబుల్, టెలిఫోన్, టూత్ బ్రష్, ట్రంపిట్, టైర్స్, వయోలిన్, వాల్ నట్, వాటర్ మెలోన్, బావి, ఈల, కిటికి, ఊలు మరియు సూది గుర్తులను కేటాయించారు. ఇందులో అభ్య ర్థులు తమకు ఇష్టమైనవి మూడు గుర్తులు సూచిస్తే, అక్షర మాలను బట్టి గుర్తులను కేటాయిస్తారు. వారి వరకు వచ్చే సరికి సూచించిన గుర్తులు ఎవరికి కేటాయించకుండా ఉంటే వాటిని కేటాయిస్తారని అధికారులు చెబుతున్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్‌గా పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు 2,500 రూపాయలు, ఇతరులకు 5 వేల రూపాయల నామినేషన్ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. మున్సిపాలిటీల్లో కౌన్సి లర్‌గా పోటీ చేసే అభ్యర్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీలు 1250 రూపాయలు, ఇతరులు 2,500 రూపాయలు నామినేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

# కొండాపూర్ యువత జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి







అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన వెంటనే గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణపై ఉక్కుపాదం మోపి, నార్కోటిక్ డిపార్ట్మెంట్‌ను 150 కోట్ల నిధులతో ఏర్పాటు చేసి, డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగిల్ టీమ్ను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. యువత మాదకద్రవ్యాల వైపు వెళ్లకుండా క్రీడల వైపు మళ్లాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

తెలంగాణలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం దేశంలోనే అరుదైన చర్యగా పేర్కొన్నారు. వచ్చే ఒలింపిక్స్ నాటికి తెలంగాణ నుంచి గోల్డ్ మెడల్స్ సాధించేలా యువతను తీర్చిదిద్దేందుకే ఈ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. స్పోర్ట్స్ యూనివర్సిటీలో ఉచిత కోచింగ్, వసతి సదుపాయాలు కల్పించి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తున్నామని అన్నారు.

కొండాపూర్ గ్రామంలో ఇంటర్నేషనల్ స్థాయి వాలీబాల్ గ్రౌండ్ను నిర్మించాలని, అవసరమైన క్రీడా సామగ్రిని అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇందుకోసం ఎంత ఖర్చయినా తన స్నేహితుల సహకారంతో అందిస్తానని భరోసా ఇచ్చారు. క్రీడల వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. అందుకే రాష్ట్రంలోని ప్రతి పాఠశాలకు ఒక పీటీఐ నియమించామని చెప్పారు.

కొండాపూర్‌ను జిల్లాలోనే వాలీబాల్‌కు కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో జాతీయస్థాయి గ్రౌండ్‌ను అభివృద్ధి చేస్తామని అన్నారు. గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు విషయమై లైబ్రరీ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డితో చర్చించి త్వరలోనే లైబ్రరీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. చదువుకున్న యువ నాయకురాలు మానస శ్రీధర్ను సర్పంచ్‌గా ఎన్నుకున్నందుకు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. యువత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడి రాణించాలని, అవసరమైన సీట్లు స్పోర్ట్స్ యూనివర్సిటీలో ఇప్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మానస శ్రీధర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, గొల్ల ఎర్రన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి, రూరల్ యూత్ అధ్యక్షుడు తూంపల్లి మహేందర్, కిషోర్ గౌడ్, కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, స్పోర్ట్స్ టీమ్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, వీసీడీ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జోయాలుక్కాస్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు.

## విద్యార్థులకు బహుమతుల పంపిణీ.



**బోధన్ జనవరి 10 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలకేంద్రంలో గల శ్రీ మాధవి పాఠశాలలో నిజామాబాద్ జోయాలుక్కాస్ బ్రాంచ్ మేనేజర్ షిజు సీజే ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జోయాలుక్కాస్ బృందం తరపున బహుమతులు అందజేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పిల్లల ముఖాల్లో ఆనందం కనిపించడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని జోయాలుక్కాస్ ప్రతినిధులు పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్పై ముత్యాల రమ, సర్పంచ్ కందగట్ల రాంచందర్ లను జోయలుక్కాస్ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి సురేష్ గౌడ్, ఉపాధ్యాయులు, జోయాలుక్కాస్ సిబ్బంది మదన్ గౌడ్ పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని జోయాలుక్కాస్ బ్రాంచ్ మేనేజర్ షిజు సీజే వెల్లడించారు.



# కాలభైరవ నూతన అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం

## -నూతన చైర్మన్ చింతల శంకర్







**రామారెడ్డి జనవరి 10 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి- రామారెడ్డి గ్రామాలలో కొలువైన పుణ్యక్షేత్రందక్షణ కాశి కాలభైరవ ఆలయ నూతన అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా
నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా కాలభైరవ స్వామి ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే

మదన్ మోహన్ రావు మాట్లాడుతూ..!

రామారెడ్డి కాలభైరవ స్వామి ఆలయం వద్ద గడిపిన బాల్య జ్ఞాపకాలు, గుర్తు చేశారు. యొక్క ఆలయ చరిత్ర ఎంత చెప్పినా తక్కువే అని అతి పవిత్రమైన కాలభైరవ స్వామి వారిని దర్శించుకుంటే మొక్కిన మొక్కులు కోరిన కోరికలు నెరవేరుతాయని నా చిన్నతనం నుండి నేను నమ్ముతున్న ఈ యొక్క భగవంతుడు అని అన్నారు. అదేవిధంగా సమస్యల దృశ్య కాలభైరవ స్వామి ఆలయంలో అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని, నూతనంగా ఏర్పడిన అభివృద్ధి కమిటీ ప్రజల మన్ననలు పొందుతూ ఆలయంలో అభివృద్ధి సంక్షమ దృశ్య కష్టపడాలని ప్రతి ఒక్కరూ తమ స్వంత పనిగా అభివృద్ధికి పోనుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. అదేవిధంగా మహిళల కోసం ప్రత్యేకంగా అసెంబ్లీలో ఆలయ ప్రాంగణంలో ఉన్న అసౌకర్యాల గురించి ప్రస్తావించడం జరిగిందని, ముఖ్యంగా మహిళలకు భద్రతకు స్నానాల గదులు మరుగుదొడ్లు, వీటిని నూతనంగా నిర్మించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ..!

నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన చింతల శంకర్ కు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి తదుపరి ఆలయ అభివృద్ధి గురించి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కృషి ఎల్లవేళలా ఉండాలని కోరుతూ గతంలో ఇదే ప్రాంగణంలో తమరు మాట ఇచ్చిన విషయం స్నానాల గదులు, మరుగుదొడ్లు, ఆలయ దర్శనానికి ఎనిమిది చుట్లు ప్రదక్షణాల కొరకు ప్రత్యేక వసతుతో భక్తులకు ఇబ్బంది కలగకుండా కృషి చేయాలని గుర్తు చేశారు. అదేవిధంగా ఈ యొక్క అభివృద్ధి కమిటీ సమిష్టిగా కలిసి ఆలయ అభివృద్ధి కొరకు అందరం పాటుపడదామని సభాముఖంగా తెలపడం జరిగింది.

చైర్మన్ చింతల శంకర్ మాట్లాడుతూ..!

ఈ యొక్క దక్షణ కాశీగా శ్రీ కాలభైరవ స్వామి ఆలయానికి సేవ చేసుకునే అదృష్టాన్ని కల్పించిన స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నూతన చైర్మన్ చింతల శంకర్ ప్రమాణ స్వీకారం చేసిన ఈ పదవి నాకు వరించిన గొప్ప అవకాశం. దీన్ని దుర్వినియోగం చేయకుం డా, సేవనే లక్ష్యంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రమాణం చేశారు. పేరుతోపాటు కమిటీ సభ్యులు కూడా ఎలాంటి బంధు ప్రీతికి తావు లేకుండా, నీతి నిజాయితీగా మనస్సాక్షతో, చిత్తశుద్ధితో, ఈ యొక్క భగవంతునికి సేవ చేసే అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకు భక్తులకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్తుల నుంచి మార్గదర్శకత్వం, భక్తుల నుంచి మద్దతును పొందు తామని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ప్రభు రాంచంద్రం గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి వంశీకృష్ణ, శ్రీనివాస్ శర్మ ,జంగం ప్రభు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, ఉపాధ్యక్షుడు ప్రసాద్, మండల కో ఆర్డినేటర్ రంగు రవీందర్ గౌడ్, ఏంసి డైరెక్టర్ రావుఫ్, అమ్ముల పశుపతి, పిప్పరి గణేష్,అజ్ఞాన్, నామాల రవి, గొల్లపల్లి సర్పంచ్ కిషన్ యాదవ్, ఈసన్నపల్లి సర్పంచ్ దోకి లచ్చయ్య,రామరెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్ కుమార్,బిపేట నర్సింలు, పిప్పరి లింగం,ఉపసర్పంచ్ నవీన్,ఉప సర్పంచ్ రమేష్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, సీనియర్ నేతలు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆలయ సౌక ర్యాలు,

దేశ స్థాయి ఆకాంక్షలు ఆలయ ఈవో ప్రభు మాట్లాడుతూ, ఆలయానికి అవసరమైన అన్ని సౌకర్యాలకు తక్షణమే నిధులు మంజూరు చేసి, భక్తులకు మెరుగైన వాతావరణాన్ని కల్పించాలి అని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ ప్రసంగంలో, దక్షణ కాశిగా విరాజిల్లుతున్న ఈ శ్రీ కాలభైరవ స్వామి ఆలయా నికి దేశవ్యాప్తంగా మొదటి స్థానాన్ని కల్పించాలి. ఇక్కడి భక్తి సాంప్రదాయాలు అందరినీ ఆకర్షిస్తా యి అని అభినందించారు.ఆలయ అభివృద్ధికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమం ఆలయానికి కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తుందని పలువురు వ్యక్తం చేశారు ఈ మహోత్సవంలో వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తు లు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సంఘం కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

## - అధ్యక్షులుగా దొడ్లి మోహన్





కామారెడ్డి ప్రతినిధి జనవరి 10. (ప్రజాజ్యోతి)

తెలంగాణ రైతు సంఘం కామారెడ్డి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షులుగా ఎన్నికైన దొడ్లి మోహన్ తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి దశరథ్, ఉపాధ్యక్షులుగా మోతి రామ్ నాయక్, సురేష్ గొండ, నర్సింలు, సహకార దర్శులుగా ఉప్పల సాయిలు, మధు, బన్సీలాల్ తోపాటు 12 మంది సభ్యులుగాను ఎన్నుకోవడం జరిగిందన్నారు. రైతుల పక్షాన పోరాటాలు చేసి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కమిటీ రాబోయే మూడు సంవత్సరాల వరకు కొనసాగుతుందని ఉపాధ్యక్షులు మోతి రామ్ నాయక్ తెలిపారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

## మాజీ సర్పంచ్ కందూరి బాలమణి లింబాద్రి





**రామారెడ్డి జనవరి 10 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రం ఈసన్నపల్లి గ్రామంలో శనివారం బాధిత కుటుంబాలను పరామర్శించిన గ్రామ మాజీ సర్పంచ్ కందూరి బాలమణి పెద్ద లింబాద్రి శనివారం గ్రామానికి చెందిన ఎర్రబాబు చనిపోవడం వలన వాళ్ళ కుటుంబానికి ఆర్థిక సహాయంగా 2000/- రూపాయలు 50 కిలోల బియ్యం అందజేశారు. తదుపరి కాంగ్రెస్ కార్యకర్త బుద్ధ రణవిత్ కుమార్ చనిపోవడం వలన వారి కుటుంబానికి ఆర్థికంగా3000/- రూపాయలు 50 కిలోల బియ్యం అందజేయడం జరిగిందని కందూరి పెద్ద లింబాద్రి మానవతా దృక్పథంతో సేవాభావంతో ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్ల బైరు యాదవ్, దోమకొండ బైరు, చింతల రవీందర్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ బట్టు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షణ భారతదేశ స్థాయి సైన్స్ ఫెయిర్ కు చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల ఎంపిక

**కామారెడ్డి రూరల్ జనవరి 10 ప్రజా జ్యోతి**

ఈ నెల 7 నుండి, 9వ తారీకు వరకు విద్యానికేతన్ హైస్కూల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్లో చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ ప్రదర్శించారు. పాఠశాల భౌతిక--రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు పి. ప్రవీణ్ కుమార్ గారి మార్గదర్శకత్వంలో స్మార్ట్ సొల్యూషన్ ఫర్ కార్ పార్కింగ్ అండ్ యూటర్న్ చాలెంజెస్ " అంశం పై పాఠశాల విద్యార్థినులు నిత్యశ్రీ, భవ్య శ్రీ రూపొందించిన ప్రాజెక్ట్ దక్షణ భారతదేశ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కు ఎంపికయింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సాయి రెడ్డి తెలిపారు.ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సాయి రెడ్డి మరియు , ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



# ముదిరాజుల శక్తి రాష్ట్రమంతా వెలిసింది

## – కామారెడ్డి ముదిరాజ్ సంఘ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రమణారెడ్డి

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 10. (ప్రజాజ్యోతి)**

2023 నవంబర్ అసెంబ్లీ జనరల్ ఎన్నికల్లో కామారెడ్డి ముదిరాజుల శక్తి రాష్ట్రమంతా దేశమంతా తెలిసిందని ముదిరాజుల ఐక్యత తో వినూత్న తీర్పు కామారెడ్డి లో వచ్చిందని ఆ తీర్పుతో ముదిరాజుల శక్తి దేశం, రాష్ట్రమంతటా రుజువైందని కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి తెలిపారు. శనివారం నాడు కామారెడ్డి పట్టణ ముదిరాజ్ సంఘం భవనంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే సొంత నిధులతో సదర్ సంఘంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇచ్చారు. అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే రమణారెడ్డి మాట్లాడుతూ ముదిరాజుల ఐక్యత గొప్పదన్నారు. గత 2023 అసెంబ్లీ జనరల్ ఎన్నికల్లో కామారెడ్డిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లను ఓడించారని తనను 7 వేల మెజారిటీతోగెలిపించారని తన జీవితంలో మర్చిపోలేని విషయమని ఎమ్మెల్యే రమణారెడ్డి గుర్తు చేసుకున్నారు. కామారెడ్డి పట్టణం ముదిరాజ్ సంఘం కి సుమారు 30 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు, ఫర్నిచర్ కు సామాగ్రికి సహకరించానని మళ్లీ ఏ అవసరం వచ్చినా తాను నెరవేర్చుతానని చెప్పారు. ముదిరాజులు సంఘటితం కావాలని ఆకాంక్షించారు. ముదిరాజులను బిసి–డి నుండి ఏ గ్రూపులోకి మార్చుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని నెరవేర్చాలని కామారెడ్డి ఎమ్మెల్యే పేర్కొన్నారు. కామారెడ్డి నియోజకవర్గ ముదిరాజుల కు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే రమణారెడ్డి అన్నారు. ముదిరాజులు పౌరుషము గలవారని మాట ఇస్తే వెనక్కి రారని, మాటకు కట్టుబడి ఉంటారని బిజెపి ఎమ్మెల్యే చెప్పారు. యువతకు



ఉపాధి లేక జీవన సమస్య ఎదురవుతుందని అన్నారు. మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరి మాసంలో వస్తున్నాయని, సదర్ సంఘం సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. పట్టణ ముదిరాజ్ సంఘానికి మరిన్ని నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో ముదిరాజులు బిజెపికి సహకరించాలని కోరారు. కామారెడ్డి నియోజకవర్గంలో ముదిరాజులు అత్యధిక సంఖ్యలో ఉన్నారన్నారు. రాజకీయ, ఆర్థిక, విద్య రంగాల్లో ముదిరాజులు ఇంకా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దాదే బాలరాజు , ప్రధాన కార్యదర్శి సునుగురి భాను ప్రకాష్, ఉపాధ్యక్షుడుబట్టు శ్రీనివాస్, పుప్పాల రామచంద్రం,చిట్యాల రమేష్, పిల్లి మల్లేష్, కాకర్ల శేఖర్, చింతల రమేష్, గొలివడ్డ శంకర్, మంద మనోజ్, కాకర్ల ఆశయ, లచ్చోలసత్యం తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు





**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 10**

లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీపై, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన అసభ్యకర వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం నిజాంసాగర్ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ సూచనల మేరకు, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జి సయ్యద్ ఖాలీద్ ఆదేశాల ప్రకారం ఈ నిరసన చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి జుక్కల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ ఇమ్రోజ్, నిజాంసాగర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాము రాథోడ్ నాయకత్వం వహించారు. నిరసనలో భాగంగా కేటీఆర్ దిష్టిబొమ్మను ఉరితీసి నడిరోడ్డుపై దగ్ధం చేస్తూ, ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, ప్రజా నాయకులపై అవమానకర వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలను యువజన కాంగ్రెస్ ఎప్పటికీ సహించదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వ్యాఖ్యలు కొనసాగితే తగిన రీతిలో ప్రజాస్వామ్యబద్ధంగా కానీ, ఘాటుగా కానీ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఉపసర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేటీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమం ఉద్రిక్తతకు దారి తీయకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎమ్మెల్యే బ్యాటింగ్ ఎంపీడీవో బౌలింగ్



**రామారెడ్డి జనవరి 10 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో యువజన నాయకులు నిర్వహిస్తున్న రామారెడ్డి ప్రీమియర్ లీగ్ యు ఆర్పిఎల్ 2026,సీసన్–6 శనివారం నిర్వహిస్తున్న సందర్భంలో మండలలో మదన్మోహన్ రావు పర్యటనలో భాగంగా జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ ప్రాంగణంలో ఈ యొక్క టోర్నమెంట్ లో పార్టిసిపేషన్ చేసి ఎమ్మెల్యే బ్యాటింగ్ చేయగా బౌలింగ్ ను నాగిరెడ్డిపేట్ ఎంపీడీవో కురుమ ప్రవీణ్ బౌలింగ్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా యువకులతో క్రికెట్ ఆడినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలభైరవ స్వామి ఆలయ చైర్మన్‌కు సన్మానం




**గాంధారి జనవరి 10 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రామారెడ్డి కాలభైరవ స్వామి ఆలయ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్‌ను శనివారం ఘనంగా సన్మానించారు. ఆలయ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గాంధారి బీసీ సంక్షేమ సంఘం సభ్యులు ఈ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి రాజులు, ఆలయ అభివృద్ధితో పాటు బీసీ వర్గాల సంక్షేమానికి చింతల శంకర్ నాయకత్వం కీలకంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలయ పరిపాలనలో పారదర్శకతతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు చీమల్ వార్ శ్రీనివాస్, గాంధారి పట్టణ అధ్యక్షులు సామల రాజు, మండల కోశాధికారి రవి, పట్టణ కోశాధికారి మోతిలాల్, కార్యదర్శి రాకేష్, సహాయ కార్యదర్శి రమేష్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరల్ తాండ లో విద్యుత్ ప్రజా బాట



**గాంధారి, జనవరి 10 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని నేరల్ తండాలో శనివారం నిర్వహించిన విద్యుత్ ప్రజా బాట ప్రోగ్రాంలో లూస్ లైన్లను సరిచేసి, తండాలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకున్నారు. ట్రాన్స్ఫార్మర్ ఓవర్ లోడ్ సమస్యను దృష్టిలో ఉంచుకుని కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అధికారులు ప్రకటించారు. అలాగే, డ్యామేజ్ అయిన కేబుల్స్ మరియు వైర్లను రిపేర్ చేసి, కొత్త వైర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డి ఈ విజయ్ పార్థసారథి, లింగంపేట్ ఏడి మల్లేష్, లైన్మెన్ జోతిష్న బాబు, స్వామి గౌడ్, రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. తండా పెద్దలు మరియు ప్రముఖులు, మాజి వైస్ ఎంపీపీ చందా నాయక్, మాజి సర్పంచ్ ప్రకాష్, మాజి సర్పంచ్ నర్సింగ్, భగత్ నారాయణ, మాజి చైర్మన్ కర్తార్ సింగ్, బర్మల్, దీప్ చంద్, పర్తాల్, జీవన్, సుందర్ సింగ్, బస్సీ రవీందర్ నాయక్, నారాయణ కారోబారి, చత్రు, సరిచంద్ తదితరులు పాల్గొన్నారు.





# ఇష్టారాజ్యమా?

- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్ నేతల ధ్వజం
- పరోక్షంగా ఫార్మా కంపెనీకి వత్తాసు పలుకుతున్న అధికార పార్టీ
- ఫార్మా కంపెనీ లాభాల్లో స్థానిక నేతలకు వాటా ఎంత?
- ప్రజాభిప్రాయ సేకరణ తుంగలో తొక్కినట్లేనా?
- ప్రజాభిప్రాయ సేకరణలో అధికార పార్టీ నేతలు ఎక్కడ?

**భిక్కనూరు, జనవరి 10 (ప్రజా జ్యోతి)**

పర్యావరణం దెబ్బతింటుందని తెలిసి, ప్రజల ఆరోగ్యాలను పణంగా పెట్టి నూతన ఫార్మా కంపెనీలకు అనుమతులను ఇప్పిస్తున్న వైనం కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామ శివారులలో జరుగుతుంది. ఫ్యూజన్ ఫార్మా పరిశ్రమ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ రోజున జరిగిన విషయమై బిఆర్ఎస్ నేత తునికి వేణు శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ,మండలంలో స్థాపించనున్న ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా7వ తేదీన ఉదయం 11 గంటల ప్రాంతంలో మాజీ సర్పంచ్ తునికి వేణు ప్రసంగిస్తూ.. అప్పటి ఎమ్మెల్యే అయిన షబ్బీర్ అలీ పేరు ప్రస్తావించడంతో,

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో సభా ప్రాంగణంలో కొంతమందితో వచ్చి మాజీ సర్పంచ్ తునికి వేనుపైన మా ఎమ్మెల్యే పేరు తీస్తావా? అని దురుసుగా మాట్లాడుతూ, పెనుగులాట చేశాడు. అధికార పార్టీ నేతల అయ్యుండి, కాలుష్య పూరితమైన ఫార్మా కంపెనీలకు అనుమతులను ఎలా ఇస్తున్నారు అని నిలదీశాడు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడం కాదు ఫార్మా కంపెనీ పనులను ఆపాలని డిమాండ్ చేశాడు. ఎం ఎస్ ఎన్ కంపెనీలో లేబర్ కాంట్రాక్టర్ గా ఉన్నది స్థానిక కాంగ్రెస్ నేత బామ్మర్ది కాదా? లక్షల్లో వాటాలు తీసుకోవడం నిజం కాదా? మీ సొంత లాభాల కోసం అమాయక జనాలను లేబర్లుగా మార్చి రక్తం పిల్చడం నిజం కాదా? ఇంత జరుగుతున్న ఎవరూ గమనించినట్టుగా జోడు గుర్రాల పై సవారి చేయడం మాని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సింది పోయి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి ఎం ఎస్ ఎన్ పరిశ్రమలో కమిషన్ల దందా కోసం చేస్తున్న ప్రయత్నం మానుకోమని హెచ్చరించాడు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజా ఆరోగ్యాలతో, పర్యావరణాలతో ఆడుకోవద్దని పత్రికాముఖంగా హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకుడు అందే మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి, వంగేటి నర్సారెడ్డి, మద్ది స్వామి, అత్తిలి శ్రీనివాస్, కోడూరి సాయ గౌడ్, జనగామ శ్రీనివాస్, బోడ నరేష్,సరస్వతి ప్రభాకర్, అంబల్ల మల్లేశం, బాధిత రైతులు, భారీ సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి మండల ఆర్యవైశ్య సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



## హాజరైన ఎమ్మెల్యే మదన్ మోహన్



**ఎల్లారెడ్డి, జనవరి 10,(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి మండల ఆర్యవైశ్య సంఘం నూతన పాలకవర్గం ప్రమాణస్వీకార మహోత్సవం, శనివారం స్థానిక ముత్యపు రాఘవులు పెంటయ్య ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. నూతన కార్యవర్గాన్ని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కంచర్ల బాలకిషన్ ప్రమాణ స్వీకారం చేయించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గా సిద్ది శ్రీధర్ గుప్త, ప్రధాన కార్యదర్శి గా ఓర విఠల్ గుప్త, కోశాధికారిగా సాయినాథ్, ఉపాధ్యక్షులుగా ముస్త్యాల పార్థ సారథి, చిదుర కృష్ణ, త్యార్ల సాయి ప్రసాద్, చెన్న సతీష్, ముప్పిడి భైరవ మూర్తి, గోగుల రాము , ఓర భీమన్న, ఉప్పల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శులుగా మోటుకూరి ప్రభాకర్, రాచకొండ హరిబాబు, ఓర చందు, మాశెట్టి కృష్ణమూర్తి, రాచకొండ రామకృష్ణ, బంధం భూమయ్య, ముస్త్యాల వెంకటేశం, రత్కంటి సంతోష్, పి ఆర్ ఓ లు గా బొందుగుల నాగేశ్వర్ రావు, తుప్తేవార్ శివకుమార్, ప్రచార కార్యకర్తగా కొండ శైలేందర్ గుప్త, ముఖ్య సలహాదారులుగా వంగపల్లి నాగభూషణం గుప్త, ముస్త్యాల రమేష్ గుప్త, ముత్యపు వీరేశలింగం, చెన్న లక్ష్మణ్ గుప్త, డాక్టర్ మారుతి రావు, కాపర్తి బాలకిషన్, ముస్త్యాల సుధాకర్, సిద్ది రాజేశ్వర్, ముప్పిడి ప్రకాష్ గుప్త, రాచకొండ రవీందర్ గుప్త, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా బొందుగుల రాజేందర్ రావు, సిద్ది చక్రధర్, ముప్పిడి హరినారాయణ, కొండం నర్సింలు, ఓర శ్రీనివాస్, నంగునూరి శ్రీనివాస్, పబ్బ బిడ్కరాజ్, ఉప్పల సంతోష్, ఓర వీరేశం, బెజుగం చందు, జాక్సానీ వెంకటేశం, ఆదిమూలం సతీష్ కుమార్, పడిగెల రమాదేవి, గౌత పద్మలచే మండల ఆర్య వైశ్య సంఘం అభివృద్ధికి శాయా శక్తుల కృషి చేస్తామని ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి గౌరవ అతిథులుగా యాద నాగేశ్వర్ రావు, కంచర్ల లింగం, ముత్యపు వీరేశ లింగం, భూమేష్ గుప్త, గౌరి శంకర్, రవీందర్ లు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార మహోత్సవానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఆతర్వాత ఆయన మాట్లాడుతూ....పట్టణ అభివృద్ధిలో ఆర్య వైశ్యుల పాత్ర కీలకమని అన్నారు. చిరు వ్యాపారాల నుంచి పెద్ద వ్యాపారాల వరకు వైశ్యులు నిజాయితీగా , తమ వ్యాపారానికి న్యాయం చేస్తారని అభినందించారు. యువకులతో కూడిన మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్య వర్గానికి అభినందనలు తెలుపుతూ , ఎటువంటి సహాయం అవసరం వచ్చిన చేయడానికి తను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఆతర్వాత సిద్ది శ్రీధర్ దంపతులు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ ఎస్ మాజీ జెడ్పిటిసి తానాజీ రావు



**గాంధారి, జనవరి 10 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని చద్మల్ తండా గ్రామానికి చెందిన బిచ్చం నాయక్ సోదరుడు నారాయణ కుమార్తె అనారోగ్యం బారిన పడటంతో గాంధారి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు వెంటనే ఆస్పత్రికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు తెలిపారు. ఈ సందర్భంగాబి ఆర్ ఎస్ మాజీ జెడ్పీటీసీ తానాజీరావు, గాంధారి స్థానిక సర్పంచ్ రేణుక--సంజీవ్, సొసైటీ చైర్మన్లు సాయికుమార్, గాంధారి కో--ఆప్షన్ సభ్యుడు తదితరులు బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. అవసరమైన వైద్య సేవలు అందేలా తాము సహకరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాంధారి మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీబీపేట్ క్రికెట్ క్లబ్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం.



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 10**

బీబీపేట్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ ప్రీమియర్ లీగ్ శనివారం ఉత్సాహంగా ప్రారంభమైంది. ఇట్టి క్రీడా పోటీలను ఎస్ ఐ కొండా విజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా క్రీడల ద్వారా మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలనే సంకల్పంతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రికెట్ ప్రీమియర్ లీగ్ లో మొత్తం 26 జట్టులు ఆడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్ ఐ కొండా విజయ్, సీనియర్ క్రికెటర్ రాజశేఖర్ పంతులు, బట్టుపల్లి నరేష్ గౌడ్,మరియు బీబీపేట్ క్రికెట్ క్లబ్ సభ్యులు మరియు వివిధ గ్రామాల ఆటగాళ్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

**ఎల్లారెడ్డి, జనవరి- 10( ప్రజా జ్యోతి)**



నిషేధిత చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై బొజ్జ మహేష్ అన్నారు. తనిఖీల్లో పట్టణంలోని కొన్ని షాపుల్లో అక్రమంగా విక్రయిస్తున్న 'చైనా మాంజా (నైలాన్, గ్లాస్ పౌడర్ కలిగిన మాంజా)' ను స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత మాంజా విక్రయాలు చేపట్టిన షాపుల యజమానులు పద్మ బాలకృష్ణ ( పన్నాలాల్ కాలనీ), బెస్త మల్లేష్ (కుమ్మరి గల్లీ) ఇద్దరు యజమానులపై బీఎన్ఎస్ సెక్షన్లుతో పాటు పర్యావరణ పరిరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించినట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. చైనా మాంజా వాడకం వల్ల పక్షులు, ప్రజలకు ప్రాణాపాయం వాటిల్లే ప్రమాదం ఉందని, ముఖ్యంగా పండుగల సమయంలో ఇలాంటి నిషేధిత వస్తువుల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# మార్పల్లి మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్.. కేసు నమోదు

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 10**
నిజాంసాగర్ మండలం మార్పల్లికి చెందిన ముగ్గురు వ్యక్తులు ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. జాతీయ రహదారి--161పై రాత్రి సమయంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వెళ్లుతున్న మూడు ట్రాక్టర్లను ఆపి తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ట్రాక్టర్లలో తరలిస్తున్న ఇసుకకు సంబంధించి ఎటువంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేనట్టు గుర్తించారు.
దీంతో పోలీసులు మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, వాటిని నడుపుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అక్రమంగా ఇసుక రవాణా చేయడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని, ప్రభుత్వ ఆదాయానికి కూడా భంగం కలుగుతోందని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణాను



ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా అక్రమ రవాణాపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# గుర్జల్ తాండ నేతలకు ఎమ్మెల్యే సన్మానం



**గాంధారి, జనవరి 10 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని గుర్జాల్ తండాకు చెందిన ప్రజాప్రతినిధులను స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డిలో ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ దసరత్ నాయక్, ప్రస్తుత సర్పంచ్ స్వాతి బాయ్, ఉప సర్పంచ్ ఉదల్ సింగ్‌లతో పాటు వార్డు సభ్యులు సురేందర్ నాయక్, బిచ్చం బిడాల, గోపాల్, లలితభాయి, రాధిభాయి, కలాభాయి తదితరులకు ఈ సత్కారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. తండాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే అందిస్తున్న సహకారంతో గ్రామ అభివృద్ధి వేగవంతమవుతోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా సమన్వయంతో ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు.

# ప్రజాపక్ష పత్రిక ప్రజాజ్యోతి దినపత్రిక

### -ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

**నాగిరెడ్డిపేట్ (ఎల్లారెడ్డి), జనవరి 10(ప్రజాజ్యోతి):**
ప్రజాజ్యోతి దినపత్రిక ప్రజా పక్ష పత్రిక అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్ లో ప్రజాజ్యోతి 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ...ప్రజా జ్యోతి పత్రిక ప్రజల సమస్యలను నిర్భయంగా ప్రదర్శిస్తూ ప్రజల ముందుకు తీస్తుందన్నారు. ప్రజా సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారానికి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తోందన్నారు. ఇది ప్రజలకు సమానమైన సమాచార సేవలను అందించే ప్రజా జ్యోతి కృషి శాశ్వతంగా కొనసాగుతుందన్నారు. తెలుగు పత్రిక రంగంలో ప్రజాజ్యోతి పత్రిక సరికొత్త ఒరడికి శ్రీకారం చుట్టిందని, మరింత అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రమణారెడ్డినీ కలిసిన సర్పంచ్ లు



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 10**
బీబీపేట మండలంలోనీ బీబీపేట గ్రామ సర్పంచ్ ఎదుల్ల సాద్విక సాయి మరియు యాడావరాం సర్పంచ్ గొబ్బూరి సుధారాణి బాపురెడ్డి లు కలిసి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఎమ్మెల్యే రమణారెడ్డికు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం గ్రామంలో గల త్రాగు నీటి సమస్య, గ్రామీణ రహదారుల సమస్య, డ్రైనేజీ, విద్యుత్ సరఫరా తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే రమణారెడ్డి హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బీబీపేట్ గ్రామ సర్పంచ్ ఎదుల్ల సాద్విక సాయి మరియు యాడావరం సర్పంచ్ గొబ్బూరి సుధారాణి బాపురెడ్డి పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ పై పోలీసుల ఉక్కు పాదం

### వారం రోజుల్లో 20032 కేసులు 22.40 లక్షల జరిమానా
### నిజామాబాద్ సిపి పి. సాయి చైతన్య వెల్లడి



**నిజామాబాద్ రూరల్: జనవరి, 10 (ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గడిచిన వారం రోజులలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ చర్యలలో భాగంగా మొత్తం 232 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు కాగా, సంబంధిత కోర్టులు రూ.22,40,000 జరిమానా విధించాయని పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ వెల్లడించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లు అలాగే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సరిహద్దులలో తేది 5-1-2026 నుండి 9-1-2026 వరకు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 232 మందిని గుర్తించి కేసులు నమోదు చేశారు. నమోదైన కేసులలో నిందితులను సంబంధిత కోర్టుల్లో హాజరుపరచగా, వారందరికీ కలిపి రూ.22.40 లక్షల జరిమానా విధించారు. అదనంగా, ఆరు మందికి వారం రోజుల జైలు శిక్ష కూడా విధించబడిందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని,



రోడ్డు భద్రత దృష్ట్యా ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను సక్రమంగా తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని, ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు.

# కుర్లా గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహణ

జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి జనవరి 10
డోంగ్లి మండలంలోని కుర్లా గ్రామంలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పశు వైద్య డాక్టర్ వినీత్ కుమార్ పశువులకు చేపట్టే చికిత్సలపై గ్రామ పశువులదారులకు, గ్రామస్తులకు పలు రకాల సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినీత్ కుమార్ మాట్లాడుతూ శిబిరానికి తీసుకొచ్చిన పశువులకు గర్భకోశ చికిత్సలు 36, సాధారణ చికిత్సలు 19 నిర్వహించామని, అలాగే దూడలకు నట్టల నివారణ చికిత్సలు మొత్తం 200 వరకు చేపట్టినట్లు తెలిపారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు కాలానుగుణంగా టీకాలు వేయించడం, పరిశుభ్రత పాటించడం ఎంతో అవసరమని ఆయన సూచించారు.
ఈ కార్యక్రమంలో కుర్లా గ్రామ సర్పంచ్ కుటుంబ సభ్యులు అశోక్ పటేల్, ఉపసర్పంచ్ కుటుంబ సభ్యులు గోపాల మిత్రులు, పశు వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు, పశువులదారులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.



# పేకాటరాయుళ్ల అరెస్ట్

**రామారెడ్డి జనవరి 10 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని ఉప్పల్వాయి గ్రామంలో సాయంత్రం స్థానిక ఎస్సై పి. రాజశేఖర్ వారి సిబ్బంది తో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు ఉప్పల్వాయి గ్రామంలోని ఓ ఇంటిపై దాడి చేయగా పేకాటరాయిలు 5 గురిని పట్టుకోవడం జరిగిందని, ఘటన స్థలంలో 5మొబైల్, 2 బైక్‌లు, నగదు 21,930/- స్వాధీనం చేసుకోవడం జరిగిందని వీరి పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.



# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సావిత్రిబాయి ఆశయాలు ఆదర్శం





## డా. భూపతిరెడ్డి

**నిజామాబాద్ రూరల్: జనవరి, 10 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన ఉద్యోగ--ఉపాధ్యాయ పురస్కారాలు--2026 కార్యక్రమం శనివారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా విద్యకు మార్గదర్శకురాలైన సావిత్రిబాయి పూలే ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, యువత నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.0--3 ఏళ్ల చిన్నారులకు పౌష్టికాహారం అందించడం, ప్రీ--ప్రైమరీ స్కూళ్ల ఏర్పాటు, యువత కోసం స్కిల్ యూనివర్సిటీ, మహిళల కోసం మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. అలాగే గేమ్స్, జోన్ స్థాయి టోర్నమెంట్ల ద్వారా యువతను శారీరకంగా, మానసికంగా దృఢంగా తీర్చిదిద్దే చర్యలు చేపడుతున్నామని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపినా, కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు స్కూళ్లకు పోటీగా నిలుస్తుండటంతో పాటు, పదో తరగతి ఫలితాల్లో శాతానికి శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమని తెలిపారు.మహిళలకు వడ్డీరహిత రుణాలు, ఉపాధ్యాయ నియామకాలు, గృహ నిర్మాణ పథకాల అమలులో ప్రభుత్వం కట్టుబాటుతో ముందుకెళ్తోందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్, నాయకులు నరాలు సుధాకర్, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీఈఓ అశోక్, మాజీ జెడ్పీ చైర్మన్ విట్టల్ రావు, కాంగ్రెస్ నాయకులు అగ్గు భోజన్న, రామచంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో నూతన ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మానం





**నిజామాబాద్ రూరల్: జనవరి, 10 (ప్రజా జ్యోతి)**

మాల మహానాడు నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు శుక్రవారం నగరంలోని టీఎన్‌జీవోస్ భవన్‌లో ఘనంగా ఆత్మీయ సన్మాన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారాం అధ్యక్షతన జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, మాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్, మాల జేఏసీ గౌరవ చైర్మన్ చెరుకు రాంచందర్ హాజరయ్యారు. విశిష్ట అతిథిగా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు షాన్ రెంజర్ల రాజేష్ పాల్గొన్నారు. అలాగే మాల జేఏసీ వైస్ చైర్మన్ సక్కి గంగాధర్, జెడ్పీ మాజీ చైర్మన్ గంట సదానందం, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సక్కి విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సక్కి ప్రభంజన్, మహిళా అధ్యక్షురాలు సుంకరి విజయ, భీంరావ్ గైక్వాడ్, కేశ్పల్లి రవి, రాంచందర్ గైక్వాడ్, మాల మహానాడు మాజీ జిల్లా అధ్యక్షులు చిట్టెటి మోహన్ రావు, రాష్ట్ర నాయకులు సుంకరి మోహన్, బోధన్ డివిజన్ అధ్యక్షులు నీరడి రవి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# మైపాల్ తాండ మార్గంలో వ్యవసాయ పంపుసెట్ల కేబుల్ వైర్లు దొంగతనం

**నిజామాబాద్ రూరల్: జనరల్, 10 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలం మైపాల్ తాండకు వెళ్లే మార్గంలో గుర్తుతెలియని వ్యక్తులు వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించిన కేబుల్ వైర్లను దొంగిలించిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికుడు కేశిరెడ్డి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం, శుక్రవారం సాయంత్రం వరకు పంపుసెట్ల వద్ద ఉన్న కేబుల్ వైర్లు శనివారం ఉదయం పొలాలకు వెళ్లి మోటార్లు ఆన్ చేయడానికి ప్రయత్నించగా కనిపించలేదని తెలిపారు. వెంటనే పరిశీలించగా, గుర్తుతెలియని దుండగులు కేబుల్ వైర్లను పూర్తిగా తొలగించి తీసుకెళ్లినట్లు గుర్తించారు.

ఈ ఘటనలో తూంపల్లి భూమయ్య, కోల భద్రయ్య, తీనేటి గంగారెడ్డి, కుమ్మరి రవి, గడ్డు నాగేష్, తీనేటి బక్కన్నకు చెందిన ఆరుగురు రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ఇప్పటికే సాగునీటి అవసరం ఉన్న ఈ సమయంలో కేబుల్ వైర్ల దొంగతనంతో పంటలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం క్రితం ఎల్లమ్మ దగ్గరికి వెళ్లే దారిలో ఇదే మాదిరిలో కేబులు దొంగిలించబడ్డాయి.

దొంగతనానికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు పోలీసు అధికారులను కోరారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించినట్లు సమాచారం.





# శ్రీ మాధవి పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు.





**బోధన్ జనవరి 10 (ప్రజాజ్యోతి)**

సూర్యుడు ధనురాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించిన సందర్భంగా మూడు రోజుల పాటు బోగి, సంక్రాంతి, కనుమ పండుగలను జరుపుకుంటామని శ్రీ మాధవి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి సురేష్ గౌడ్ తెలిపారు.

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ మాధవి పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై ముత్యాల రమ, గ్రామ సర్పంచ్ కందగట్ల రాంచందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులచే బోగి మంటలు వేయించి పాలు పొంగించారు. అనంతరం చిన్నారులకు బోగి పళ్ళు పోశారు. తదుపరి విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నాట్య ప్రదర్శనలతో సంక్రాంతి పండుగ వైభవాన్ని కళ్లకు కట్టినట్లు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. అనంతరం పాఠశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నిజామాబాద్ జోయాలుక్కాస్ షిజు సీజే బృందం ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.

తదనంతరం పాఠశాల యాజమాన్యం ముఖ్య అతిథులను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు సూర్యనారాయణ, గంగారెడ్డి, ఉపాధ్యాయులు కళ్యాణి, స్వప్న, జ్యోతి, జమున, వెంకటలక్ష్మి, అమృత, విజయలక్ష్మి, జయ, జయశ్రీతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ లను సన్మానిచ్చిన లయన్స్ క్లబ్

**కమ్మర్ పల్లి జనవరి 10,ప్రజా జ్యోతి**

కమ్మర్ పల్లి మండల కేంద్రంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన కమ్మర్పల్లి మండల సర్పంచులకు సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా మండలము సర్పంచ్లందరూ ఈ కార్యక్రమానికి వచ్చి సన్మానం స్వీకరించడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దినప్పుడే సర్పంచ్ గుర్తింపు వస్తుందని ఈ అవకాశాన్ని సర్పంచులు సద్వినియోగపరుచుకొని గ్రామంలోని సమస్యలను సామరస్య దృక్పథంతో పరిష్కరించి ప్రజల మన్నులను పొందాలని కోరారు అలాగే మీ గ్రామాలలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రానున్న కాలంలో వివిధ కార్యక్రమాలను చేపడతామని తెలిపారు మరియు లైన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్పల్లి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు ఆపరేషన్లు చేపడుతున్నామని సామాజిక కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలను కూడా చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి రేవతి నలిమెల గంగాధర్ కోశాధికారి తెడ్డు రమేష్ వైస్ ప్రెసిడెంట్ నోముల నరేందర్ పాలే పు నరసయ్య హైమద్ చింత ప్రదీప్ సుంకరి విజయ్ కుమార్ లైన్స్ క్లబ్ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది

